తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శనివారం 30-03-2024 

## నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### సిరిసిల్ల వస్త్ర సంక్షోభంపై సీఎం రేవంత్‌కు బండి లేఖ

హైదరాబాద్,మార్చి29:
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ లేఖ రాశారు. సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని లేఖలో కోరారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం వల్ల గత 4 నెలలుగా యజమానులు, నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పాత బకాయిలు 270 కోట్ల రూపాయలు ఇంతవరకు చెల్లించలేదని.. వాటిని చెల్లించాలని ఆయన లేఖలో కోరారు. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని.. ఫలితంగా వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి పని చేస్తున్న దాదాపు 20 వేల మంది పవర్ లూమ్,

మిగతా 2లో..





## ఆకులరాలే కాలం ఇది

### పనికరాని ఆకులు చెత్తలో పడుతున్నాయి

### కష్టకాలంలో ఉంటే ద్రోహంచేసి వెళుతున్నారు

### పార్టీ వీడినవారు కాళ్లుమొక్కినా వెనక్కి తీసుకోం

### పార్టీని వీడుతున్న వారిపై మండిపడ్డ హరీష్‌రావు

సిద్దిపేట,మార్చి29:
కష్టకాలంలోఉన్న సమయంలో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయి-ంలో ధ్వజమెత్తారు. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని, అలాంటి వారంతా పనికిరాని ఆకుల మాదిరిగా పార్టీని వీడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇవాళ మన పార్టీ నుంచి కొంతమంది నాయకులు బయటకు పోతున్నారు.. కార్యకర్తలు ఎవరూ వెళ్లడం లేదు. ఎవరైతే మధ్యలో మన పార్టీలోకి వచ్చారో.. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు ఎవడైతే పార్టీ నుంచి పోయారో.. రేపు కాళ్లు మొక్కినా పార్టీలోకి రానిచ్చేది లేదని పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఎట్టి పరిస్థితుల్లో వారిని పార్టీలోకి రానిచ్చే పరిస్థితి లేదు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. ఇది అన్యాయం కాదా..? ఏం తక్కువ చేసింది పార్టీ వారికి.. అన్ని అవకాశాలు ఇచ్చింది.

మిగతా 2లో..

## మారుతున్న రాజకీయ సమీకరణాలు

### తాటికొండను మళ్లీ రప్పించే యత్నం

### వరంగల్ సీటులో పోటీకి రంగం సిద్ధం



హైదరాబాద్,మార్చి29:
లోక్‌సభ ఎన్నికల ముంగిట తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల వేళ రాజకీయ వలస పక్షులు పార్టీలు మారుతున్నాయి. సీట్ల కోసం, అధికారం కోసం నేతలు అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు దూకేస్తున్నారు. కండువాలు మార్చేందుకు మొహమాట పడడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి జంపింగ్ జపాంగుల పర్వం జోరందుకుంది .తాజాగా వరంగల్ బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత కడియం శ్రీహరి పార్టీని వీడితే మరో ముఖ్య నేత మరోసారి చేరేందుకు సిద్ధమయ్యారు. అసెంబ్లీ టికెట్ దక్కపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీకి చేసిన రాజీనామాను

మిగతా 2లో..

## బిఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ షిప్

**ముందుగా జైలుకు వెళ్లేది హరీష్‌రావే**

**రాజపుష్పతో వెంకట్రామిరెడ్డి బంధం చెప్పాలి**

**బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు డిమాండ్**



మెదక్,మార్చి29:
బిఆర్ఎస్ పార్టీపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు చేసిన కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. గులాబీ పార్టీపై రఘునందన్ రావు తీవ్ర విమ-ర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ షిప్ అని ఎద్దేవా చేశారు. రంజిత్ రెడ్డి నుంచి కడియం కావ్య వరకు బీఆర్ఎస్ ను వీడి వెళ్లిపోతున్నారని విమర్శిస్తున్నారు.

మిగతా 2లో..

## మాపై సోషల్ మీడియాలో అవాస్తవాలు

**మేం బిఆర్ఎస్ పార్టీని వీడేదిలేదు**

**మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టీకరణ**

**తుదిశ్వాసవరకు బిఆర్ఎస్‌లోనే ఉంటాం**

**సబిత తనయుడు కార్తీక్ రెడ్డి స్పష్టీకరణ**

హైదరాబాద్,మార్చి29:
సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు

మిగతా 2లో..

## నేత కార్మికుల బకాయిలను వెంటనే
# విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

అనుబంధ రంగాల కార్మికులు పనుల్లేక పస్తులుంటున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "అప్పులు చేస్తూ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ బకాయిలు చెల్లించాలని, కొత్త ఆర్డర్లతో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని గత 27 రోజులుగా చేనేత కార్మికులు సమ్మె చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఇంతవరకు కనీస స్పందన లేకపోవడం బాధాకరం." బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు ప్రవేశపెట్టి ఖచ్చితంగా బతుకమ్మ చీరలను నేయాలంటూ ఆసాములను, యజమానులపై ఒత్తిడి చేసి పాత వ్యాపారాలను బంద్ చేయించిందన్నారు. ఆ తరువాత మాస్టర్ వీవర్స్ పేరుతో పెద్ద యజమానులకు బతుకమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి చిన్న యజమానులను, ఆసాములుగా కూలీలుగా మార్చిందన్నారు. బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసిన యజమానులకు సైతం ప్రభుత్వం నుండి సక్రమంగా పేమెంట్లు రాకపోవడంతో దాదాపు రూ.270 కోట్ల మేరకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. దీంతో వ్యాపారాలు చేయడానికి డబ్బుల్లేక, కొత్త ఆర్డర్లు లేక యజమానులు వస్త్ర పరిశ్రమను బంద్ పెట్టారని.. ఫలితంగా పరిశ్రమతోపాటు అనుబంధంగా ఉన్న వార్పిన్, సైజింగ్, డైయింగ్ రంగాలపై ఆధారపడి బతుకుతున్న వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గత 27 రోజులుగా ఆసాములు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని బండి సంజయ్ వెల్లడించారు. వారి డిమాండ్లు న్యాయమైనవేనని.. వెంటనే మీరు స్పందించి సమ్మె విరమింపజేయడంతోపాటు ప్రభుత్వ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.అట్లాగే పవర్ లూం కారా□నాలకు గత 24 సంవత్సరాల నుండి 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న విద్యుత్ ను నిలిపివేయడంతో రెట్టింపు విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు. ఆసాములు ఆ బిల్లులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. దీంతో కోట్లాది రూపాయల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని లేఖ ద్వారా సీఎం రేవంత్‌కు తెలిపారు. తక్షణమే విద్యుత్ బకాయిలను మాఫీ చేయడంతోపాటు విద్యుత్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలని కోరుతున్నామన్నారు. దీంతోపాటు కార్మికులకు ఇవ్వాల్సిన 10 శాతం యార్న్ సబ్సిడీని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకం అర్ధాంతరంగా నిలిచిపోయిందని.. ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించడంతోపాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుండి అధిగమించేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

## మారుతున్న రాజకీయ
# సమీకరణాలు

మొదటిపేజీ తరువాయి..

ఉపసంహరించుకోబోతున్నట్లుగా సమాచారం. ఇప్పటికే రాజయ్యతో హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ నేతలు టచ్‌లోకి వెళ్లారు. శనివారం సాయంత్రం రాజయ్య నేరుగా కేసీఆర్‌తో భేటీ కానున్నారు. ఒకవేళ కడియం శ్రీహరి వరంగల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తే.. ఆయన



మీద పోటీగా రాజయ్యను బరిలోకి దింపేందుకు బీఆర్ఎస్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే పార్టీలో చేరికపై తన కార్యకర్తలతో చర్చించి చెబుతానని రాజయ్య చెప్పినట్లు సమాచారం. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో ఎన్నికల తరవాత బీఆర్ఎస్ పార్టీకి రాజయ్య రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ కాంగ్రెస్‌లో చేరలేదు. మరోవైపు ఆయన రాజీనామాను కూడా కేసీఆర్ ఆమోదించలేదు. మరోవైపు అనూహ్యంగా వరంగల్ ఎంపీ స్థానం నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించారు. తండ్రి శ్రీహరితో కలిసి ఆమె కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తిరిగి రాజయ్య పేరు తెరపైకి వచ్చింది. తన ప్రత్యర్థి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరనుండటంతో మళ్లీ సొంతగూటికి వచ్చేందుకు రాజయ్య సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తాడికొండ రాజయ్యను ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.

# ఆకులరాలే కాలం ఇది

మొదటిపేజీ తరువాయి..

పార్టీకి అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది ఆకులు రాలేకాలం.. ఇప్పుడు అట్లనే మన పార్టీలో నుంచి కొన్ని పనికిరాని ఆకులు చెత్తకుప్పలో కలిసి పోతున్నాయి. ఆకులు పోయాక మళ్లీ కొత్త చిగురు వచ్చి ఆ చెట్టు వికసిస్తుంది. కొన్ని ఆకులు పోయినట్టు కొంతమంది నాయకులు పోవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం, ఈ ప్రాంతం కోసం పని చేసేపార్టీ. అసలు రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? ఉద్యమంలో జై తెలంగాణ అనలేదు. ఇప్పుడు కూడా అనడం లేదు. కనీసం ఏనాడైనా అమరవీరుల స్థూపం వద్ద రెండు పూలు పెట్టలేదు. తెలంగాణ మీద ప్రేమ లేదు ఆయనకు. తెలంగాణ కోసం పోరాడింది మనం. రాజకీయంగా లబ్ధి పొందేందుకు వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అడ్డా.. మెదక్ ఎంపీ స్థానంలో ఇప్పుడు కూడా బీఆర్ఎస్ గెలిచి తీరాల్సిందే. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో పట్టున పది మంది లేకున్నా.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి.. రానే రాదు కానే కాదు అన్న తెలంగాణ తెచ్చి పెట్టిండు. తెలంగాణ వస్తదంటే ఆ రోజు ఎవరూ నమ్మలేదు.. కానీ కేసీఆర్ తెలంగాణను తెచ్చిపెట్టిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## మాపై సోషల్ మీడియాలో
# అవాస్తవాలు

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు. తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చె÷–లలెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బంది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలియకపోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రావాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము బీఆర్ఎస్ పార్టీ వీడుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని, చివరి శ్వాస వరకు కేసీఆర్‌తోనే తమ ప్రయాణం కొనసాగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

రంగారెడ్డి జిల్లా ప్రజల రుణం ఏనాటికీ తీర్చుకోలేనిది. నాన్న పటోళ్ల ఇంద్రారెడ్డికి ఐదు సార్లు, అమ్మ సబితమ్మకు ఐదు సార్లు అవకాశం ఇచ్చారు. 1983 నుంచి ఇప్పటి వరకు పదిసార్లు జిల్లా ప్రజల ఆశీస్సులు పొందాం. మా ప్రస్థానం వేరు.. ఇప్పుడు పార్టీలు మారుతున్న వారి ప్రస్థానం వేరు. వారికి మాకు చాలా తేడా ఉందని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంద్రారెడ్డికి ఎన్టీ రామారావు భిక్ష పెట్టారు. 1994లో ఆగస్టు కుంభకోణం తర్వాత ఎన్టీ రామారావుతో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఇంద్రారెడ్డి ఒకరు. ఎన్టీ రామారావు చనిపోయిన తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానంతో కాంగ్రెస్ పార్టీలో చేరాం.

రాజశేఖర్ రెడ్డి ఉన్నంత వరకు ఇబ్రహీంపట్నం నుంచి తాండూరు వరకు కాంగ్రెస్ పార్టీకి ఏ కష్టం, నష్టం వచ్చినా మా అమ్మ కాలు అరిగేలా తిరిగింది. పార్టీ కోసం కష్టపడింది. నమ్మకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అమ్మ మీద ఐదు సీబీఐ కేసులు పెట్టింది. వేరే వారికి రెండు మూడు టికెట్లు ఇచ్చి, మాకు ఒక టికెట్ ఇచ్చి అవమాన పరిచేలా ప్రవర్తించారు. చివరకు కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని ఖతం చేయాలని ఎ÷–లాన్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని చెప్పి కేసీఆర్, కేటీఆర్ టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి, అవకాశాలు ఇచ్చారు. కాంగ్రెస్‌కు మేం వెన్నుపోటు పొడవలేదు. పార్టీనే మాకు వెన్నుపోటు పొడిచింది. ఇప్పుడు పార్టీలు మారేవారితో మమ్మల్ని పోల్చకండి. ఏ విధంగానైతే ఎన్టీఆర్, వైఎస్సార్‌తో ఎలా ఉన్నామో కేసీఆర్ వద్ద కూడా చివరి శ్వాస ఉంటాం అని కార్తీక్ రెడ్డి తేల్చిచెప్పారు.

## బిఆర్ఎస్ మునిగిపోతున్న
# టైటానిక్ షిప్

మొదటిపేజీ తరువాయి..

అధికారంలో ఉండగా బీఆర్ఎస్ నేతలు అనేక అక్రమాలు చేశారని ఆరోపించారు. ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేసినోళ్లు సేవ చేస్తామని వస్తున్నారు.. మెదక్ ప్రజలారా ఆలోచించాలని సూచించారు. ఇంకా ఎన్ని రోజులు అబద్దాలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. రఘునందన్ ఎవరి జోలికి వెళ్లడని తన జోలికి వస్తే మాత్రం ఉరుకునేది లేదని స్పష్టం చేశారు. 'బీఆర్ఎస్ మోసాలను ఎండగడుతం. 17 స్థానాలు గెలిచి ప్రధాని మోదీకి మోదీకి కానుకగా ఇస్తాం అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదట జైలుకు వెళ్లాల్సింది హరీశ్ రావే. దుబ్బాక ఉప ఎన్నికల్లో నన్ను, నా కుటుంబాన్ని చాలా ఇబ్బంది పెట్టారు. తొందరగా టైటానిక్ షిప్ లో నుంచి కేసీఆర్ కుటుంబం బయటకు రావాలి. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఆస్తులు ఎంత. రూ.17 కోట్లు అని ఎమ్మెల్సీ అఫిడవిట్ లో చూపించారు. వెంకట్రామిరెడ్డి కి రాజపుష్ప కంపెనీ తో సంబంధం ఉందో లేదో చెప్పాలని అన్నారు. గల్లీలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దిల్లీలో మాత్రం మోదీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని రఘునందన్ రావు అన్నారు. నాలుగు దశాబ్దాలుగా కాని పనులు తనను ఎంపీ గా గెలిపిస్తే చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. మెదక్ ఎన్నిక ఏకపక్షం కానుందన్న రఘునందన్ రావు ఆత్మగౌరవాన్ని కాపాడేలా పనిచేస్తానని స్పష్టం చేశారు.



# సంగమేశ్వర్‌లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





కామారెడ్డి జిల్లా దోమకొండ , 29 మార్చి ( ప్రజా జ్యోతి ) . దోమకొండ మండలంలోని సంగమేశ్వర గ్రామంలో గల జి ఎఫ్ ఎం ఆధ్వర్యంలో ప్రార్థన హాల్ లో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. ప్రతి ఏటమాదిరి ఏసు క్రీస్తు మానవాళి ఆత్మ రక్షణకై మరణించాడని ఆయన సిలువ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ శ్రీనివాస్ సాప పాల్గొని ప్రత్యేక సందేశాన్ని అందించారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తూ జీసస్ చేసిన త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని తెలిపారు . యేసు తన జీవితాన్ని పణంగా పెట్టి లోకానికి ఒక సందేశాన్ని ఇచ్చి మరణాన్ని జయించి లేచిన వాడే యేసు క్రీస్తు అని తెలిపారు .ఏసుక్రీస్తు పవిత్ర దేవాలయ నిర్వాహకుల మత మౌఢ్య దురంకార వ్యాపార దుర్మార్గ చర్యలను నిరసించి ఆనాడు సమాజంలో ప్రజా చైతన్యం తీసుకురావడం వలన యేసు క్రీస్తుపై దేశద్రోహం నేరం ఆరోపించి కఠిన సిలువ శిక్షకు గురి చేశారన్నారు. తొలి వాక్యంలో తనను హింసించిన వారిని సైతం క్షమించమని యేసు క్రీస్తు ప్రార్థించాడు అని తెలిపారు. నాడు యేసు సిలువపై పలికిన చివరి ఏడు మాటలను సిలువ ధ్యానంగా గుడ్ ఫ్రైడే ఆచరించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఏసుక్రీస్తు శిలువపై మ-రణించడానికి ముందు పలికే ఏడు మాటలను ప్రేమకు బాధ్యతకు ఆయన మరణం గురించి వివరించారు. సమాజ శ్రేయస్సుకు విశ్వాసం జీవన గమనానికి మార్గదర్శకాలు సూచించారు. క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలం నుండి విమోచింపవలెనని మన పాపాలను నిమిత్తం తన్నుతాను సిలువకు క్రీస్తు అప్పగించుకున్నాడు తెలిపారు. ప్రజలకు విమోచనం కలుగునట్లుగా విమోచన క్రయ ఘనంగా సిలువ మరణం పొందాడని తెలిపారు . ప్రతి ఏటా గుడ్ ఫ్రైడే వేడుకలలో భాగంగా యేసుక్రీస్తుకు శిలువ వేతకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవ సోదరులు నియమ నిష్ఠలు, భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించి పవిత్రంగా ఆచరిస్తూ ప్రార్థన చేస్తారని తెలిపారు. గుడ్ ఫ్రైడే తర్వాత వచ్చే ఆదివారంను ఈస్టర్ పండగ వేడుకగా ఆచరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, జ్ఞాన్ , రాజ్ కుమారులు, మోహన్ రెడ్డి కమల మార్కు, మరియమ్మ, రాజు, రిబిక, రాజయ్య పున్నమ్మ, జ్యోతి భాగ్యమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఒక వ్యక్తి మృతి





నిజాంసాగర్ మార్చి 29 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెన్నబోయిన అనిల్ కుమార్ (28) అనే వ్యక్తి గురువారం రాత్రి చెట్టుకు ఉరేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం పని నిమిత్తం భార్యా భర్తలు హైదరాబాద్ వెళ్లారు. స్నేహితుని పెళ్లి కోసం సొంత గ్రామానికి వచ్చారు. భార్య డీజే దగ్గర డ్యాన్స్ చేయకు పడుకో ఇంటి దగ్గర అన్న ఒక్క విషయంతో గొడవ మొదలైంది. గొడవ పద్ద తర్వాత తన భార్యను వారి పుట్టింటి అయినా జక్కాపూర్ గ్రామంలో వదిలి తన కొడుకుని తీసుకుని వచ్చి వాళ్ల నాన్న దగ్గర ఉంచి నేను బయటకు వెళ్ళొస్తాను చెప్పి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్టు స్పష్టం చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జడ్పీటిసి

– నారెడ్డి మోహన్ రెడ్డి



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చి 29 హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో శు క్రవారం కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, రామారెడ్డి మండల జడ్పీటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రామారెడ్డి మండలం కొన్ని గ్రామాలు జహీరాబాద్ కాంసెన్సీలో ఉండగా మరికొన్ని గ్రామాలు కామారెడ్డి జిల్లా కాంసెన్సీ పరిధిలో ఉన్నాయి. ఇందుకు గాను రామారెడ్డి మండలాన్ని కామారెడ్డి ఎంపీ కాంసెన్సీ లో కలపాలని అదేవిధంగా జిల్లాతో పాటు మండల అభివృద్ధికి తోడ్పడాలని సీఎం ని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# బాధితుడికి ఎల్ఓసి అందజేత



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 29 ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోసానిపేట మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి కలవడం జరిగింది.పోసానిపేట గ్రామానికి చెందిన బలగం రాజయ్య హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో శాస్త్ర చికిత్స కోసం సుమారు ఐదు లక్షలు రూపాయల వరకు బాధితుడి కుమారుడు శ్రీకాంత్ కు ఎల్ఓసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి, రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నిశాంత్ ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 29 బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని కిష్టాపూర్, చించొల్లి, బరంగ్ ఎడిగి, నాగాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సీఈవో విఠల్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయల మద్దతు ధర ప్రకటించింది అన్నారు. రైతులు వారి యొక్క ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటర్ అధికారి కరుణాకర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మోటార్ బైక్ లపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

– పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి మార్చి 29 కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అతిగా శబ్దము చేయు మోటారు సైకిళ్లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా (18) బుల్లెట్ వాహనాలను సీజ్ చేయడం జరిగింది ఇట్టి వాహనాలు అతిగా శబ్దం చేయడమే కాకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వారి వాహన సైలెన్సర్ చేయు శబ్దము ఉండటం వల్ల, వాటిని సీజ్ చేసి, ఆ సైలెన్సర్ల స్థానంలో ఒరిజినల్ సైలెన్సర్ ను బిగించే విధంగా కౌన్సిలింగ్ చేయడం జరిగింది.పట్టణ ప్రజలందరికీ ముఖ్య గమనిక ఏమనగా, మీమీ వాహనాలకు మోటారు వాహనాల చట్టంలో రూపొందించిన నిబంధనలకు అనుగుణంగానే సైలెన్సర్లను ఉ ంచుకోవాలని, లేనియెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.అంతేగాక మీమీ కాలనీలలో ఎవరైనా వ్యక్తులు అధిక శబ్దంతో కూడిన వాహనాలను నడిపిస్తూ, ప్రజా జీవనానికి అసౌకర్యం కలిగించిన ఎడల అట్టి బండ్ల యొక్క నంబర్లను మరియు ప్రాంతాన్ని మాకు తెలియపరిస్తే, ఆ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ చేయడంతో పాటు, అలా చేస్తున్న వారిపై వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

### జహీరాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి

# గెలిస్తే తెలంగాణ భవన్‌లో వాచ్మెన్‌గా పని చేస్తా..!

– మలి ఉద్యమకారులకు ప్రాధాన్యత లేదు – కొత్తగా వచ్చిన వారికే ఇన్చార్జీలు

– అతిమాముల రమేష్ గుప్తా ఆవేదన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్ 29** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కరుడు కట్టిన ఉద్యమకారుడి ఆవేదన , మలి దశ ఉద్యమం లో తొలి ఉద్యమకారునిగా చెపుతున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిస్తే. తెలంగాణ భవన్ లో వాచ్మెన్ గా పని చేస్తానని ప్రకటన చేశారు. అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు అందరు డమ్మీ క్యాండేట్లు, జహీరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవక పోతే జహీరాబాద్ నియోజకవర్గం బాద్యులు నా లాగా మీరు ఏమి చేస్తారో సవాల్ చేయండి. తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ లోకి రాకముందు వారి పరస్థితి ఏమిటీ ఒకసారి ఆలోచించండి ఉద్యమకారులారా ఉద్యమ కారులు అప్పుడు ఇప్పుడు అలానే వున్నారా లేదా..? బిఆర్ఎస్ పార్టీ లోకి వలస వచ్చిన వారు ఎట్లావున్నారో చూడండి తెలంగాణ ప్రజలారా! ఒకసారి ఆలోచన చేయండి తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యరతులారా మీకు మికోసం పార్లమెంట్ ఇంచార్జి లుగా వ్యవరిషతున్న వారికీ దోసుకోవడం దాసుకోవడం ఒకటే తెలుసు మీరు ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గం లో తిరిగినప్పుడు కూలీలతో కావాలంటే ర్యాలీ కి వచ్చిన వారిని మీ మనుషులతో వాకబు చేయండి. ఒక 2000 వెలమందితో ర్యాలీ తీస్తారు మీరు ఖుషి గెలుపు బాటలో ఉన్నాం అని ప్రకటనలు ఇస్తారు. చేతులు కాలినంక ఆకులు పట్టుకొని ఏమి లాభం గతంలో తమిళనాడు లో జయలలిత తదానంతరం అక్కడ పార్టీ ఎలా ముక్కలు అయినాదో ఇక్కడ కూడా త్వరలో అదే పరస్థితి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఎంపీ అభ్యర్థులరా మీకు ఇంచార్జి లుగా వ్యవహారిస్తున్న వారు ఉద్యమ కారులు అయితే మంచిగ ఉంటుండే కానీ మె-ంత్తం తెలంగాణ లో ఖర్చు పెట్టె క్యాండెట్ ఉంటే చాలు ఇంచార్జి లు మీకు గెలుపు బాటలో భ్రమలో చుక్కలు చూపిస్తారు? అన్నం వుండికింద లేదా ఒక మెతుకు చాలు చెప్పడానికి ఇక్కడి నుండి తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి చుక్కలు చూపించి ఎలా ఓటమికి కారణం అయినరో గ్రహించండి ఇది ఏ ఒక్కరినో కించపరిచే విషయం కాదు నగ్న సత్యాలు తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమ కారులను బిఆర్ఎస్ పార్టీ లోకి వలస వచ్చినవారు ఉద్యమ కారునితో అన్న మాటలు నీవు పార్టీ పిల్లరువే కాదు అనడం లేదు, మేము వేలి వేషన్ పిల్లర్లు గా ఎవరు చూడరు వేలి వేషన్ మాత్రమే చూస్తారు. అని హేలనగ మాట్లాడినారు పిల్లర్ లు కుంగి పోయే స్థితి కి వచ్చిన బిఆర్ఎస్ పార్టీలో రైతు నాగలి గుర్తు తో పార్టీ పెట్టారు అని నేను చెప్తే 10 మందో 20 మందో కాదు 95 పర్సెంట్ అన్న మాట,గత నేను 10 సంవత్సరాలనుండి కొంత మంది అన్న నేను 15 సంవత్సరాల నుండి అని కొంత మంది దీనిని పట్టి తెలంగాణ ప్రజలారా గుడ్డు వచ్చి కోడిని వెక్కిరిస్తూ అన్న చందంగా మారిపోయింది పరస్థితి!

# షాట్ సర్క్యూట్‌తో ఇల్లు, షాప్ దగ్ధం



**పరిగి, మార్చి 29 : (ప్రజా జ్యోతి)** పరిగి మండలం యాబాజిగూడ గ్రామంలో గురువారం రాత్రి కొమ్ము నారాయణ-శశికళ కు చెందిన ఇల్లు తో పాటు వారు నిర్వహిస్తున్న కిరాణా షాప్, లేడీస్ కార్నర్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్ వలన తన ఇల్లు తో పాటు కిరాణా షాప్, లేడిస్ కార్నర్ దగ్ధం కావడంతో పది లక్షల పైన ఆర్థికంగా నష్టపోయానని బాధితుడు కొమ్ము నారాయణ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి తెలిపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉ ంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల పొడిగింపు

– ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య – ఈ నెల 30 వరకు దరఖాస్తుల స్వీకరణ



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకై దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. గురుకులాల్లో 6, 7, 8, 9 తరగతుల్లో అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు సమర్పించేందుకు ఈనెల 23 వరకు గడువు ఉండగా గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా కేటాయించబడిన కేంద్రాలలో ఏప్రిల్ 2న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారంతా సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు ప్రవేశ పరీక్షకు నిర్ణీత సమయానికన్నా ముందుగానే చేరుకోవాలని సూచించారు.

# చాముండేశ్వరి రాజగోపుర నిర్మాణానికి విరాళం అందజేత

**కామారెడ్డి జిల్లా దోమకొండ , 29 మార్చి ( ప్రజా జ్యోతి) .** దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి దేవి అమ్మవారి దేవాలయంలో నిర్మిస్తున్న రాజగోపుర నిర్మాణం కోసం తలమడ్ల గ్రామానికి చెందిన ఎస్ సోమిరెడ్డి వారి కుటుంబ సభ్యులు 5001 రుపాయలు, గంభీరావుపేట శైలజ ప్రవీణ్ గౌడ్, దంపతులు 11001 రూపాయలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలకు శాలువాకప్పి అమ్మవారి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలకుర్తి శేఖర్, చింతల రాజేష్, ఆశంశెట్టి రాజయ్య, మన్నె సాయి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# దేశాన్ని పాలించే సత్తా నరేంద్ర మోడీకే ఉంది

– జహీరాబాద్ గడ్డపై కాషాయం జెండా ఎగరవేయాలి

– ఎల్లారెడ్డిలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో

జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి



**ఎల్లారెడ్డి మార్చి- 29( ప్రజా జ్యోతి)** దేశాన్ని పాలించే సత్తా ప్రధాని నరేంద్ర మోడీకి ఉందని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో వి కె వి ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ,బిజెపి పార్లమెంట్ ఇంచార్జి, ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డితో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ.. దేశ ఖ్యాతిని ప్రపంచ నాలుమూలల చాటిన మోడీనే మరోసారి ప్రధాని అవుతున్నారని తెలిపారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం తో మోడీ విశేషంగా కృషి చేసి విజయం సాధించారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్ ప్రగతి పథం లో నడువాలంటే మోడీ తోనే మనందరం పయనించాలని అన్నారు. గత పదేళ్లలో జహీరాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి చేసేందుకు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నానని, ఇప్పుడు మోదీ ప్రభుత్వంలో ఇంకా ఎక్కువ నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రతీ బిజెపి కార్యకర్త గ్రామీన స్థాయి నుంచి సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో రానిస్తే తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. జహీరాబాద్ గడ్డపై కాషాయం జెండాను ఎగురవేసి మోడీకి బహుమతిగా ఇద్దామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో 140 కోట్ల ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించి ప్రాణాలకు అండగా నిలిచినట్లు ఆయన గుర్తు చేశారు అయోధ్యలో 500 ఎళ్ల తర్వాత బాల రాముడి ఆలయాన్ని నిర్మించి అదేవుడి దర్శనం ఇచ్చిన మోదీ అభినందనీయమని కొనియాడారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 ఎంపీ సీట్లు గెలవాలని అందులో జహీరాబాద్ ఉండాలని కోరారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ రవి గౌడ్, ప్రభారీ మహిపాల్ రెడ్డి, బానాల లక్ష్మారెడ్డి, శుభాష్ రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ లింగారావు, కో కన్వీనర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మండలాల అధ్యక్షులు రాంరెడ్డి, నర్సింలు శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, మధుసుదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు



**వికారాబాద్ ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనర్ రిపేర్ పనుల అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలపై, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరి పై దేవుణి కృప ఉండాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ హెూమంలో గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు వారి అల్లుడు కూతురు అనన్య, చేతన్ లు హెూమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలందరు సుఖ సంతోషాలతో, నిండు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారికి కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. అనంతరం పూజకు వచ్చిన నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# వికలాంగుడి పై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

## - వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధుల డిమాండ్



**తాండూర్ మార్చి 29 ప్రజా జ్యోతి:-** దివ్యాంగుడైన గణేష్ ను ఫోన్ లో దూర్భాషలాడిన సదరు వ్యక్తి పై దివ్యాంగుల చట్టం 2016, సెక్షన్ 92 ప్రకారం చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 27 న నిర్వహించిన సదరం క్యాంపులో ఇన్చార్జిగా వచ్చిన డాక్టర్ గుండ్ల మర్పల్లి గ్రామానికి చెందిన నందికంటి మల్లమ్మ అనే మహిళకు వికలాంగుల సర్టిఫికెట్ జారీ చేయడంలో అర్హత లేదని తిరస్కరించడంతో మల్లమ్మ కుటుంబ సభ్యుడైన ప్రతి వ్యక్తి వికలాంగుడైన గణేష్ను దుర్భాష లాడి అవమానానికి గురి చేసాడని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కావలి నర్సిములు, డిజబులిటి రూరల్ డెవలప్ అసోసియేషన్ అధ్యక్షుడు కూర యాదయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంస్థ ప్రతినిధులు షబ్బీర్, బస్వారాజ్, తాండూర్ అధ్యక్షుడు , ముష్టి కృష్ణ, వికలాంగుల నాయకులు, ఖలీల్, గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### గత పొరపాట్లను సరిదిద్దుకొని

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

## - జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని రెట్టించిన ఉత్సాహంతో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, అరికె పూడి గాంధీ , కాలే యాదయ్య , డాక్టర్ సంజయ్, అనిల్ జాదవ్ ,మాజీ ఎమ్మెల్యేలు , మహేశ్ రెడ్డి, రోహిత్ రెడ్డీ లతో కలిసి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తక్కువ మెజారిటీతో అభ్యర్థులు ఓడిపోయారని అన్నారు. అప్పుడు జరిగిన పొరపాట్లను సరి చేసుకుని ప్రజల మద్దతును కూడగట్టుకుని ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలి

## - గ్రామస్తుల డిమాండ్




**తాండూర్ మార్చి 29 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం ఐనెల్లి గ్రామములో గత రెండు సంవత్సరాల క్రితం బాల వికాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ మూత పడటంతో గ్రామ ప్రజలకు ఇబ్బందిగా ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కావాలనే మూసి వేశారని ఆరోపిస్తున్నారు. వాటర్ ప్లాంట్ కొనసాగే సమయంలో గ్రామానికి చెందిన సుమారు 150 మంది ప్రజలు ఒక్కొక్కరు రూ 300 లతో మంచినీళ్లు తీసుకెళ్లడం కోసం సభ్యత్వ కార్డును పొందామని చెప్పారు. ఇట్టి కార్డుతో కేవలం రూ 5 రూపాయలకే ఆటోమేటిక్ మిషన్ ద్వారా 20 లీటర్ల మంచి నీళ్లు వచ్చేవని చెప్పారు. గత పాలకులు స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను కావాలని మూసివేశారని పలువురు గ్రామ-స్తులు వివరించారు.`రెండేళ్లుగా బాగానే కొనసాగిన వాటర్ ప్లాంట్ ప్రస్తుతం రాజకీయ రాద్ధాంతంతోనే మూతపడ్డదని చెప్పారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఆధ్యాధునిక టెక్నాలజీతో ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ సిస్టం మూగబోయిందని అంటున్నారు. దీంతో మినరల్ వాటర్ కు అలవాటు పడ్డ ప్రజలు పక్క గ్రామాల నుండి 20 రూపాయల ఖర్చుతో 20 లీటర్లు తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచినీటి సమస్య దాహం తీర్చుకోవడం కూడా కష్టమవుతుందని చెప్పారు. ఇప్పటికైనా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్థానిక అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్ ను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# తాగునీటి ఎద్దడికి తావీయకుండా చర్యలు తీసుకోవాలి

## - మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయం కలగొద్దు
## - మూగజీవాల కోసం నీటి తొట్టెలు నింపాలి
## - అధికారులను ఆదేశించిన జడ్పి చైర్‌పర్సన్ సునీతా రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 29 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడికి తావివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి శుక్రవారం జిల్లా పంచాయతీ, తాగునీటి సరఫరా అధికారులను ఆదేశించారు. వేసవి కారణంగా భూగర్భజలాలు అడుగంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో అక్కడక్కడ తాగునీటి ఎద్దడి ఉన్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఎలాంటి ఆటంకం లేకుండా రోజు తాగునీటి సరఫరా చేయాలని అధికారాలకు సూచించారు. బోర్లు తవ్వించిన నీళ్లు పడే అవకాశాలు తక్కువ ఉన్నాయని, ఉన్న వనరులను వినియోగించుకోవాలని సూచించారు. మరోవైపు ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా తాగునీటిని వృధాచేయకుండా వాడుకోవాలని కోరారు. మరోవైపు చెరువులు, కుంటలు అడుగంటిపోయినందున మూగజీవల కోసం గ్రామాల్లో ఉన్న నీటి తొట్టెలను రోజు నింపాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. ఓ వైపు మల్కాజిగిరి లో ప్రచారం చేస్తూనే మరోవైపు ఇక్కడ జిల్లా ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# మెదక్ అసెంబ్లీలో చెల్లని హరీష్

- బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ షిప్
- మామను మించిన అబద్దాల అల్లుడు
- నాయకులంతా ఆలోచించి బయటకు రావాలి
- ఎంపీ స్థానాలన్ని బీజేపీ గెలవడం పక్కా
- ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్ కుటుంబం జైలుకు
- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



**ప్రజా జ్యోతి మెదక్ ప్రతినిధి :** మెదక్ అసెంబ్లీ లో చెల్లని అల్లుడు హరీష్ కామారెడ్డి లో ఓటమి చవి చూసిన మామ కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకు వెళ్లడం కాయమని మెదక్ పార్లమెంట్ భాజపా అభ్యర్థి రఘునందన్ రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న టైటానిక్ షిప్ అని టైటానిక్ లాగా భారస కాలగర్భంలో కలుస్తుందని ఇప్పుడే నాయకులంతా ఆలోచించి బయటకు రావాలని పార్లమెంట్ స్థానాలన్ని బీజేపీ గెలవడం ఖాయమని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి టైటానిక్ గతి పడుతుందని అన్నారు.ఎంపీ ఎన్నికల్లో నిలబెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు.రోజుకో అభ్యర్థులను మారుస్తున్నారని కేసీఆర్ కు నాయకుల మీద విశ్వాసం కోల్పోతున్నారని తెలిపారు.మెదక్ ఎంపీ స్థానానికి ఉద్యమ కారులను,మేధావుల ను పక్కన పెట్టి కబ్జాకోర్లు బినామీ నేతలు ప్రజా సేవ ముసుగులో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నా నాయకుల కు టిక్కెట్ కేటాయించడంలో అంతర్యం ఏమిటో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ ప్రజలకు చెప్పాలన్నారు. ఉద్యమ కారులు ప్రజాప్రతినిధులు అవమానంగా బాధపడ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసానికి ప్రతి రూపం మాజీ మంత్రి హరిశ్ రావు అనిసిద్దిపేట వాసులకు హరీష్ కోసం అర్థమౌతుందని మెదక్ ప్రజలారా ఆలోచించండన్నారు.ఉద్యమ కారుడు రఘునందన్ రావు అంటే మీకు ఎందుకు భయమని బీఆర్ ఎస్ నేతలను ప్రశ్నించారు.నన్ను ఒక్క మాట అంటే నేను నాలుగు మాటలు అంటనని పేర్కొన్నారు. కామారెడ్డిలో చెల్లని కేసీఆర్ తెలంగాణలో ఎక్కడ చెల్లుతాడని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,హరీశ్ రావ్ జైలు కెల్లడం ఖాయమని స్పష్టం చేశారు. టైటానిక్ పడవ నుంచి బయటకు రండి..నాయకులంతా ప్రాణాలు కపాడుకోవాలని సూచించారు. ప్రజలంతా గల్లీలో ఎవరున్నా సరే ఢిల్లీ లో మాత్రం నరేంద్రమోదీని కావాలనుకుంటున్నారని వివరించారు.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఆస్తుల వివరాలు వెల్లడించాలని 17 కోట్లు ఉన్నాయని చెప్పిన నువ్వు 100 కోట్ల ఆస్తుల ఎలా వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. మెదక్ ప్రజల బిడ్డగా ఆశే శ్వాసగా ఉండి పనిచేస్తానని,అవినీతికి తావులేకుండా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానని మెదక్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని రఘునందన్ రావు కోరారు.మెదక్ పార్లమెంట్ ఎన్నిక ఏక పక్షమేనని..మాకు ఎవ్వరూ పోటీ లేరని బీజేపీ మెదక్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పక్కాఅని రఘునందన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, నిజాంపేట్ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బెండె వీణ, మల్లేశం, నందా రెడ్డి,శ్రీపాల్,ఆకుల రాములు, సంగమేశ్వర్ గౌడ్, భూమగౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

### మలేష్ యాదవ్ గృహంలో మల్లన్న పండుగకి హాజరైన

## నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**శివంపేట ప్రజజ్యోతి :** శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వర్రే మల్లేష్ యాదవ్ గృహంలో జరిగిన మల్లన్న దేవుని కళ్యాణం శుభకార్యానికి హాజరైన టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిస్కుందు అంజయ్య,బిజిలిపురం సత్తయ్య,వారాల గణేష్,వంజరి గౌరీ,ఇసు గారి అరుణ్,కామిని నాగేష్,సరిగారి నారాయణ,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,లస్కర్ ఆంజనేయులు,ఈసారపు రాజు గౌడ్,షేక్ అలీ,మహమ్మద్ షబ్బీర్,మరియు పిఎన్జి యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫాతిమాపూర్‌లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### – ఫాదర్ బోయపాటి సైమన్ రెడ్డి

**కొత్తూరు మార్చి 29 (ప్రజా జ్యోతి)** క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని ప్రత్యేక సందేశకులు ఫాదర్ బోయపాటి సైమన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చి ఫాదర్ బోయపాటి సైమన్ రెడ్డి ఆధ్వర్యంలో శిలువ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంతో అద్భుతంగా జరుపుకుంటున్న గుడ్‌ఫ్రేడే ద్వారా ఏసు క్రీస్తూ శిలువలో పలికిన ఏడు మాటలు ద్వారా క్షమా గుణం, బాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయా గుణాలను అలవర్చుకోవాలన్నారు.పాపుల కోసమే ఏసూ క్రీస్తు ఈ లోకంలో జన్మించి, శిలువలో రక్తం చిందించి ప్రాణాలు అర్పించినట్లు తెలిపారు. పాపపు జీవితాన్ని వదలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల కోఆప్షన్ మెంబర్ విజయ్ పాల్ రెడ్డి, పారిష్,కౌన్సిల్ మెంబర్స్ దిలీప్ రెడ్డి,మర్రెడ్డి,వినయ్,జైపాల్, గ్రామస్తులు ఆల్విన్ రెడ్డి,లాధు రెడ్డి,యాగ రెడ్డి,సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,బాల్ రెడ్డి,ఆరోగ్య రెడ్డి,ప్రతాప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల్లో హామీలను అమలుచేస్తామని మాట తప్పిన కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేసి మోసపోవద్దు

### పార్టీ ద్వారా పదవులు పొంది ద్రోహం చేసినవాళ్లను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదు

### – సిద్దిపేటపై బీజేపీకి ఎందుకింత ద్వేషం? – మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం కొండ మల్లయ్య గార్డెన్ లో జరిగిన మెదక్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చెంత ఉన్న నాయకులను కాంగ్రెస్ ఇదివరకు కూడా తీసుకెళ్లింది.అన్నారు కాంగ్రెస్ కొంతమంది నాయకులను కొంటుందేమోగాని బీఆర్ఎస్ కార్యకర్తలను కొనలేదు అన్నారు రానే రాదన్న తెలంగాణను కేసీఆర్ సాధించి పెట్టాడు కేసీఆర్. కేసీఆర్ లేని తెలంగాణను ఊహించలేం. పార్టీ ద్వారా పదవులు పొంది ద్రోహం చేసినవాళ్లను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదు అన్నారు సిద్దిపేట కార్యకర్తలకు ఇది పరీక్ష. నా ఎన్నిక కోసం మీరు ఎంత కష్టపడ్డారో వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం కూడా అంతే కష్టపడాలని కోరుతున్నా. అన్నారు.సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్నవాళ్లు ఈ రోజు ఇక్కడికొచ్చి సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నారు. అని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీని కూడా అమలు చేయని కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో ఓట్లడిగే అర్హత లేదన్నారు 2 లక్షలు రుణమాఫీ అయినోళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి, కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి అన్నారు. యాసంగి వడ్లకు 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ బాండు పేపర్లు ఇచ్చింది. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? కారుకు ఓటేసి వాళ్లకు గుణపాఠం నేర్పాలి. అన్నారు ఇప్పుడు వడ్లు వస్తున్నా రైతుబంధు 15వేలు ఇంకా ఇవ్వలేదు. పదివేలు కూడా రాలేదు. 15 వేల రైతుబంధు వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు, రాని వాళ్లకు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి. అని , బీడీ, గీత కార్మికులకు.. ఇతర పింఛనుదారులకు 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. వాళ్లందరికీ ఈ విషయం వివరించాలి. అన్నారు వందరోజుల్లో హామీలను అమలుచేస్తామని మాట తప్పిన కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేసి మోసపోవద్దు. అన్నారు సిద్దిపేటలో అభివృద్ధిని రేవంత్ అడ్డుకుంటున్నారు. నేను శాంక్షన్ చేసిన వెటర్నరీ కాలేజీని కొండంగల్‌కి తరలించాడు. శిల్పారామం, అల్లీపూర్ డబుల్ రోడ్డు పనులను మధ్యలోనే అడ్డుకొని నిధులను కొడంగల్‌కు తరలిస్తున్నారు. అని కొడంగల్‌కు నువ్వు ఏమైనా తీసుకుపో. కానీ సిద్దిపేటకు వచ్చినవి తీసుకపోతే చూస్తూ ఉరుకోం. సిద్దిపేట ప్రజలు కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు చేస్తారు. సిద్దిపేట మీద రేవంత్‌కు ఇంత పగ ఎందుకు? కేసీఆర్ మాట తప్పని మనిషి. కల్యాణలక్ష్మి, పింఛన్లు.అన్నారు ఏ హామీ విషయంలోనూ మాట తప్పలేదు.సిద్దిపేటపై బీజేపీకి ఎందుకింత ద్వేషం? రఘునందన్ దుబ్బాక నుంచి గెలిచినా ఎందుకు ఢిల్లీ నుంచి నిధులు తీసుకురాలేదు? ఇతనికి ఓటేయడం మన వేలితో మన కంటినే పొడుచుకోవడం. ఇతడు గెలిస్తే మనకు న్యాయం చేస్తాడా? రఘునందన్ బాగా పనిచేస్తే మొన్నటి ఎన్నికల్లో 54 వేల ఓట్ల తేడాతో ఎందుకు ఓడించిన్రు? అన్నారు సిద్దిపేటలో ప్రతి అంగుళంపైనా అవగాహన ఉన్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి. సిద్దిపేటలో 2 వేల డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించడంలో ఆయన పాత్ర కీలకం. అన్నారు పేద పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాడు. విద్యావంతుడు, కలెక్టర్‌గా పనిచేసిన ఆయనను గెలిపించుకుంటే ఢిల్లీలో మన గొంతు బలంగా వినిపిస్తాడు. నిధులు తీసుకొస్తాడు.అన్నారు సిద్దిపేట ఒక ఆలయంగా నేను పనిచేశాను. సిద్దిపేట ప్రజలను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను. అన్నారు తెలంగాణ గొంతుక, ఆత్మగౌరవ ప్రతీక అయిన బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి.అన్నారు

**– సిద్దిపేట అభివృద్ధిని చూసి కళ్లల్లో నిప్పులు పోసుకున్న పార్టీలు బిజేపీ, కాంగ్రెస్**

సిద్దిపేట అభివృద్ధి పై కళ్ళ మంటలు పెట్టుకున్న బీజేపీ, కాంగ్రెస్ పై వీడియో ప్రదర్శన చూపించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు సిద్దిపేట అభివృద్ధి గురించి బహిరంగంగా మాట్లాడిన రఘునందన్‌రావు ఇప్పుడు బిజేపీ అభ్యర్థిగా సిద్దిపేటకు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తాడు. సిద్దిపేటను చూసి ఒక్కనాడైనా ఓర్వలేదు. నువ్వు కూడా ఎమ్మెల్యేగా గెలిచి కేంద్రంలో అధికారంలో ఉన్న నీ పార్టీ ద్వారా దుబ్బాకను ఎందుకు అభివృద్ధి చేసుకోలేదు. అన్నారు కాంగ్రెస్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు సైతం సిద్దిపేట అభివృద్ధిని జీర్ణించుకోలేదు. ఓట్లేసి గెలిపించిన సిద్దిపేట నియోజకవర్గ ప్రజల కోసం శ్రమించడమే నేను చేసిన తప్పా.. అభివృద్ధి చేయవద్దా, ప్రజల మంచిచెడ్డ అరుసుకోవద్దా, ప్రజలకు అందుబాటులో ఉండొద్దా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి. రఘునందన్, ఇద్దరు కూడా సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసినవాళ్లే అన్నారు . బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో కుట్రలు పన్నారు. అవేవి సాధ్యం కాకపోవడంతో ఇప్పుడు అధికారంలోకి రాగానే కుట్రలు అమలు చేస్తున్నారు. రేవంతరెడ్డి తన అధికారం అడ్డం పెట్టుకొని సిద్దిపేట వెటర్నరీ కళాశాలను తన కొడంగల్‌కు తరలించుకుపోయాడు. అని చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ నుండి ఇల్లంతకుంట ఫోర్‌లేన్ రద్దు చేసి, నిధులను కూడా రాకుండా చేశాడు. అన్నారు

**పేదల కోసం 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తా బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి**

మెదక్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో బీ ఆర్ ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపి స్థానాన్ని భారీ మెజార్టీతో విజయం సాధించి అధినేత కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు కానుక ఇద్దామని అన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా అని ఎంపీగా గెలిచిన తరువాత రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తానని వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చారు .నియోజక వర్గాలలో బి ఆర్ ఎస్ కార్యకర్తల కోసం సుమారు 2 కోట్లు ఖర్చు పెట్టి ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ , జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ , మున్సిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్సు మంజుల, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు , పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల సాయిరాం , మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సుడా మాజీ చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి , బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోహెడలో.. ఘనంగా “గుడ్ ఫ్రైడే” మహోత్సవం





**కోహెడ, మార్చి 29 (ప్రజా జ్యోతి)** “గుడ్ ఫ్రైడే” ను పురస్కరించుకొని, కోహెడ మండల పరిసర ప్రాంతాల నుండి అనేక భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ బండ మత్తయి.. గుడ్ ఫ్రైడే అంటే శుభ శుక్రవారం అన్నారు. ఈ రోజు ప్రపంచ మానవాళి కొరకు ఏసుక్రీస్తు 2000 సంవత్సరాల క్రితం మనుష్యులందరి విమోచన గురించి, ప్రపంచ పటంలో మధ్యలో ఉన్న యేరుషలేములో అనేక శ్రమలు అనుభవించి కల్వరి సిలువలో మరణించాడు. అంత మాత్రమే కాదు, మూడవ దినం అనగా ఆదివారం తిరిగి లేచాడని, దీనిని చరిత్ర కూడా తెలియపరుస్తుందని తెలియజేశారు. క్రైస్తవులు దీనిని పవిత్రంగా ఆచరిస్తారు. పాస్టర్ బి.ఇసాక్, సంఘ పెద్దలు యవనస్తులు స్త్రీలు పిల్లలు అనేకులు పాల్గొన్నారు.

# బీజేపీ హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

– మేకల మోహన్ యాదవ్



**మౌలాలి, మార్చి 29, (ప్రజాజ్యోతి):** కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆయన మౌలా లి హనుమాన్ నగర్ హిల్ ఏరియా బూత్ నెంబర్ 269 లో ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భం గా ప్రతిఇంటికి వెళ్లి బీజేపీ ఆధ్వర్యంలో రూపొందిం చిన కరపత్రాలను ఆయ న ప్రజలకు పంపిణీ చేశా రు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వం అమలు చేసిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన స్థానిక ప్రజలకు వివరించారు. మోదీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. దేశ సమగ్రత, ప్రజల అభ్యున్నతి కోసం నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి లోక్ సభ బీజేపీ అభ్యర్థి ఈట ల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి, ప్రధానికి బహుమానం ఇద్దామన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకు లు మహేష్ యాదవ్, రాజు, గణేష్, శేఖర్, మధు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్ గిరిలో భారీ మెజార్టీ అందించాలనే లక్ష్యంగా దృఢ సంకల్పంతో ఉన్నారు

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఎంకెఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలంటే, కాంగ్రెస్ అధిష్ఠానం నమ్మకాన్ని నిలుపుకునేలా కూకట్ పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పట్నం సునీత మహేందర్ రెడ్డికి భారీ మెజారిటీ అందించేలా కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్ పల్లి తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్కాజ్ గిరిలో భారీ మెజారిటీ అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయడానికి పట్టుదలతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్రంలో మళ్ళీ వచ్చేది బీజేపీ ప్రభుత్వం మే మోదీ పాలనే

– ఈటల రాజేందర్, మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి





**మల్కాజిగిరి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** కేంద్రంలో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం రాబోతోందని, దేశాభివృద్ధికి,తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ‘కమలం’ గుర్తు కు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాల ని మల్కాజిగిరి లోక్ సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. శుక్ర వారం మల్కాజిగిరి లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఊసరవెల్లి లా రంగులు మారుస్తూ మాట్లాడుతున్నారని, మొదటి సారి ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ కు వచ్చినప్పుడు' పెద్దన్న' అని సంభోధించారని తెలిపారు. ఇప్పుడు మోదీ గీడీ అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతు న్నారన్నారు. రేవంత్ నువ్వు చిన్న మనిషివి బిడ్డా, ఈ అధికారం మీ అమ్మ నాన్న ఇచ్చింది కాదు, కేసీఆర్ ను ఓడ గొట్టడానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారన్నారు. మోదీని విమర్శించిన వారు ఏమై పోయారో కళ్లారా... చూశాం, నీకు అదే గతి పడుతుంది, అసెంబ్లీ ఎన్నికలు అని కాంగ్రెస్ కు ఓటు వేశాం.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు బీజేపీ కే మా ఓటు వేస్తా మని తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నాడి తెలుసుకొని మసలుకోవా లన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసు కోండి, మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి, తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ లో..వరంగల్ సీటు ఇస్తా అంటే,అమ్మో బీఆర్ ఎస్ లో ఎంపి టికెట్ వద్దు.. వద్దు అని ఆ పార్టీ అభ్యర్థులు, నాయకులు బెంబేలెత్తు తున్నారని ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు బీఆర్ ఎస్ పార్టీ అంటే నెంబర్ వన్ అని ఆ పార్టీ నాయకులు గొప్పగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు పోటీ చేయ డానికి దిక్కులేరు. ఉన్న వారు కారు దిగి పారి పోతున్నారని విమర్శిం చారు. 10 ఏళ్ల పాలన తరువాత కూడా మోడీని, బీజేపీని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తుంటే, బీఆర్ ఎస్ ను ఇంటికి పంపుతు న్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారు లు, నాతో పాటు టీఆర్ ఎస్ లో పని చేసిన నాయ కులు, తెలంగాణ అభివృ ద్ధి కోసం, దేశాభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పుట్టిన యూపీ లోనే అడ్రస్ లేక వేరే సీట్లో గెలిచారు, వారు ఇచ్చిన హామీలు అమలు చేస్తే దేనికంటే దానికి రెడీ అని ఛాలెంజ్ విసిరారు. మల్కాజిగిరిని నరేంద్ర మోదీ గుండెల్లో పెట్టు కున్న నియోజక వర్గమ ని, ఈ ప్రాంత ప్రజల ప్రేమకు నరేంద్ర మోదీ ముగ్ధుడైనాని ఆయనే స్వయంగా నాగర్ కర్నూ ల్, జగిత్యాల సభలలో తెలియజేశారు. బీజేపీ గెలిచే 400 స్థానాల్లో మల్కాజి గిరి కూడా ఒకటి కాబోతోందని రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి మా ఓటు కమలం గుర్తుకే, మోదీ కే అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్తున్నా రన్నారు. మల్కాజిగిరి లో బీజేపీని భారీ మెజారిటీ తో గెలిపించి, మోడీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నామని ప్రజలు చెబుతుంటే సంతోషం కలుగుతుందని ఈటల రాజేందర్ అన్నా రు. మోదీ హయంలో 12 కోట్ల టాయిలెట్స్ కట్టిం చారని, బాంబుల మోత లు లేవని,తెగిపడ్డ శరీ రాలు లేవన్నారు పుల్వామా దాడి చేస్తే , సర్జికల్ స్ట్రైక్ చేసి బదులు తీర్చుకున్నామన్నారు. ధర్మాన్ని గెలిపించండి, ఈ ఎన్నికల్లో డబ్బు, మద్యానికి పాతర వేయాలని, కమలం గుర్తు కి ఓటు వేసి తనను లక్షన్నర మెజారిటీతో గెలిపించాలని ఈటల రాజేందర్ కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ఆర్ కె శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, సీనియర్ నాయకులు మధుసుదన్ రెడ్డి, వీకే మహేష్,వేణు గోపాల్ రెడ్డి, వడ్డి సుబ్బారావు, ప్రియతం రామకృష్ణ, కార్పొరేటర్ లు శ్రవణ్ కుమార్, గున్నాల సునీత శేఖర్ యాదవ్, భానుప్రకాష్, వాసంశెట్టి శ్రీనివాస్, గిరి వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్,నరసింహ గౌడ్, టీంసాయి,దొమ్మాటీ సంతోష్ కుమార్,ప్రసన్న కుమారి, అనిపెద్ది సాయి బాబు,లింగారావు, జై శ్రీ రాం కిరణ్, మేకల మోహా న్ యాదవ్, మడిపడిగే జగదీష్,గణేష్ ముదిరాజ్, ఓం ప్రకాశ్, కిరణ్ శ్రే తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

ఉత్సవాలకు హాజరుకానున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలేశుని గుట్టపై వెలసిన పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం నేడు మండల కేంద్రంలో కన్నుల పండుగగా జరగనుంది. ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారని వారు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లు పూర్తి చేసామని పేర్కొ న్నారు. కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొనే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగుదేశం

– టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు

– షాద్ నగర్‌లో ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ వేడుకలు



**నందిగామ, మార్చి 29(ప్రజాజ్యోతి):** తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగుదేశం ముందుకు సాగుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు బూర్గుల వెంకటయ్య గౌడ్, పట్టణ టిడిపి అధ్యక్షులు గంధం ఆనంద్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బక్కని నర్సింహులు స్వగృహంలో జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బక్కని నరసింహులు మాట్లాడుతూ.. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారనీ అన్నారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారనీ, ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైందనీ, తెలుగుదేశం ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుందని అన్నారు. తెలుగుదేశం జిందాబాద్ అంటూ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, కందూరి అజయ్ గౌడ్, మేడిగ శీను, కొండన్నగూడ శీను, కొండన్నగూడ రమేష్, ఈశ్వర రావు, రాములు గౌడ్, అచ్చన్న గారి భాస్కరరెడ్డి, నందుగారి భూపతిరెడ్డి, గంటల శంకరయ్య, దాసరి అనంతయ్య, కుడుముల యాదయ్య, బక్కని చిన్న నరసింహులు, కోనేటి యాదయ్య, బస్సుగూడెం నర్సింలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో గుర్తింపు

– ప్రతి ఒక్కరూ ప్రజా జీవితంలో ఏదో రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

– హిమాయత్ నగర్‌లో చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్






**మొయినాబాద్: మార్చ్ 29 (ప్రజా జ్యోతి)** సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పామెనా భీమ్ భరత్ పేర్కొన్నారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కట్టమీద ప్రకాష్, కట్ట మీది శ్రీనులు తమ తల్లిదండ్రులు కట్టమీది నరసింహ, సత్యమ్మల జ్ఞాపకార్థం హిమాయత్ నగర్ చౌరస్తాలో ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా శుక్రవారం భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తీవ్రమైన వేసవి ఎండలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని వారి దాహార్తిని తీర్చేందుకు ఇలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు చేసినప్పుడే మంచి గుర్తింపు కీర్తి ప్రతిష్టలు వస్తాయన్నారు. వచ్చే ఈ వేసవి లో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురాణం వీరభద్ర స్వామి, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ముదిగొండ రవి యాదవ్, బైకని కుమార్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు బుర్రకాయల రమేష్ ముదిరాజ్.సంగెం రాజు గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, పూడూరు రాజు, పూడూరు ప్రవీణ్, షాబాద్ మధు,మాల ఎల్లేష్ . కుశంగల నవీన్. శివయ్య. పుడూరు టిల్లు. వజిత్. ఫైల్ నవీన్. తదితరులు ఉన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

– పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

– ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ నూతన కమిటి ఎన్నిక

– అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీను అరుణ్ కుమార్




**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. చేవెళ్ల కేంద్రంలో అంబేద్కర్ భవనంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ హాజరై మాట్లాడుతూ..... విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా విద్యారంగ సమస్యలు ఉన్నాయని వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని కాలయాపన చేసిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయకుండా మాటల వరకే పరిమితం అయ్యింది.స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను కాలేజీ యాజమాన్యలు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారు. కావున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ లు ప్రారంభిస్తున్నాయని అలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. చేవెళ్ల జోన్ ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక చేవెళ్ల జోన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులుగా శ్రీను కార్యదర్శిగా అరుణ్ కుమార్ ను ఎన్నుకున్నరు. ఉపాధ్యక్షులు సాయి యశ్వంత్, సాయి అక్షిత్ సహాయ కార్యదర్శులుగా చందు, శివ, విఘ్నేష్,శివ ప్రసాద్ లతో పాటు 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నరు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... విద్యార్థి సమస్యలపై పోరాడుతామన్నారు. తమపై నమ్మకంతో అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

– జలమండలి ఏజీఎం వంశీకృష్ణ




**హైదరాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉమానగర్ లోని మెయిన్ పార్కు నందు జలమండలి, గాంధీ జ్ఞాన ప్రతిష్ట సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి ఏజీఎం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కాలనీలో తాగనీరు వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తాగునీరు రోడ్లపై వదిలి పెట్టే వారిని ఇప్పటికే గుర్తించామని వారికి నోటీసులు జారీ చేస్తున్నామని, తమ పద్ధతులను మార్చుకోకుంటే కుంటే జరిమానాలను విధిస్తామని హెచ్చరిస్తూ, తాగునీటిని తక్కువ మొత్తంలో వాడుకుంటూ ఇతరులకు సైతం నీటి పొదుపుపై అవగాహన కలిగించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కొద్దిపాటి జాగ్రత్తల వలన చాలా నీరు ఆధా చేయవచ్చుని, వర్షపు నీటిని ప్రతి ఒక్కరు ఒడిసి పట్టుకునే విధంగా చిన్నదో, పెద్దదో తమ ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, నీటి వృధాను అరికట్టాలని తెలిపారు. లేని యెడల బెంగుళూరు తరహాలో మంచినీటి కష్టాలు వస్తాయని చెప్పారు. నీటి సంరక్షణపై అవగాహన కొరకు మా సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమంలా కృషి చేస్తున్నారని, వారి సూచనలతోనే ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, జల ప్రతిజ్ఞ చేయిస్తున్నామని గుర్తు చేశారు. తదనంతరం జల ప్రతిజ్ఞ చేయించి, 'సేవ్ వాటర్ సేవ్ లైఫ్', 'నిర్మిద్దాం నిర్మిద్దాం ఇంకుడు గుంతలు నిర్మిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్పీ జస్వాల్, ప్రధాన కార్యదర్శి పద్మ బాలచందర్, కోశాధికారి సీతాదేవి, వైస్ ప్రెసిడెంట్ జయశంకర్, డాక్టర్ ఫైజల్, జలమండలి మేనేజర్ మౌనిక, గాంధీ జ్ఞాన ప్రతిష్ట ప్రతినిధులు వై.శివారెడ్డి, ప్రణీత్, సాయి, భార్గవ్, సతీష్, నాగరాజు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణానికి దాతల విరాళాల వెల్లువ



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి గుడి నిర్మాణానికి దాతలు భారీ విరాళాలు అందజేశారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో మల్లన్న గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి లక్ష రూపాయలు,గుడిపల్లి నరసింహారెడ్డి 1,50,000, ఇంద్ర పాటి రాఘవరెడ్డి (టిల్లు) లక్ష రూపాయలు, అత్తిలి జగన్నాథ్ రెడ్డి 50,000, సంతోషిమాత వే బ్రిడ్జి వెంకటరెడ్డి 51,000 వేలు, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... విరాళాలు అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ మల్లన్న స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. మల్లన్న స్వామి గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తి మల్లేష్ దండు సత్యం తెగులపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఏసిపి కెవిపి రాజును కలిసి ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్, మిర్యాల రమేష్ తదితరులు ఏసీపి ని సన్మానించి వారిలో ఉన్నారు.

## ఇవి మోదీ ఎన్నికలు కావు దేశ ప్రజల ఎన్నికలు

### – చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చి29(ప్రజాజ్యోతి):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి "ప్రజా ఆశీర్వాద యాత్ర" శుక్రవారం పరిగి, రంగాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో కొనసాగింది. ఈ యాత్ర అనేక ప్రాంతాల మీదుగా పరిగి, రంగాపూర్ మండలాల్లోకి ప్రవేశించింది. వివేకానంద విగ్రహం పరిగి మండలం నుంచి ప్రారంభమై, కొడంగల్ సర్కిల్ మీదిగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోయిన కారణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసేది ఏమీ లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చునులో విఫలమవుతున్నారని మండిపడ్డారు. దేశ అభివృద్ధి పథంలో మరింత దూసుకెళ్లాలంటే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిగా ఎన్నుకోవాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలని అన్నారు. బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.మోడీని చూసి ఓటేయండి నాకు కాదు నాకు ఓటేస్తే మోడీకి వేసినట్టే అని ప్రజలు చెప్పుకుంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రజ యాత్రలో నాకు కడుపు నిండినంత సంతోశంగా ఉందన్నారు నేను ఎప్పుడు ప్రజలోన్నే ఉంటానన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కుటుంబ పాలనలే కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం,దేశం కోసం,దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ ప్రధాన మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారని, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ పథకం,పేదలకు ఇంటి నిర్మాణంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయాన్ని విజయ సంకల్ప యాత్రలో ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 17 స్థానాల్లో విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణతో పాటు దేశమంతా మోదీయే మరోసారి ప్రధాన మంత్రిగా కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

## గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**ఇబ్రహీంపట్నం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న నిందితుల్ని ఆదిభట్ల పోలీసులు పక్కా సమాచారంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈనెల 28న దాదాపు సాయంత్రం ఐదు గంటలకు ఆదిభట్లలోని బీరప్ప గుడి వద్ద ఎస్ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి పహారాలో ఉండగా ఇద్దరు వ్యక్తులు ఆదిభట్ల నుంచి టిసిఎస్ వైపు వెళ్లే దారిలో ఆ ఇద్దరు వ్యక్తులు సంచులతో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పక్క సమాచారం ఉండడంతో వారిని అనుమానితులుగా భావించి వెంటనే అరెస్టు చేశామని పేర్కొన్నారు. దూల్ పేట్, హుస్నా బాద్ కు రాజు సింగ్ (37), అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని కమ్మగుడ గ్రామానికి చెందిన ఉప్పు లోకేశ్వర్ (20) ఇద్దరు అరెస్ట్ అయ్యారని రాజు సింగ్ నుంచి 2 కిలోల గంజాయి, ఓ సెల్ ఫోన్, లోకేశ్వర్ నుంచి 1.5 కేజీల గంజాయి, ఓ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు కృష్ణ, వెంకటేష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజుకు ఘన సన్మానం

**హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్న రాజు ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించడంతో శుక్రవారం హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో పోలు సంపత్, బిఖ్యానాయక్, బందారపు శ్రీనివాస్, గుగులోతు రాజు నాయక్, పోతారం శ్రీనివాస్, లింగాల యాదగిరి, రాజు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే



**చిన్నకోడూర్ ,మార్చి 29 (ప్రజా జ్యోతి):**మండల రామునిపట్ల గ్రామంలో సి .ఎస్. ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే నిర్వహించారు.యేసుక్రీస్తు ప్రభువును సిలువ వేసిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారు.ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి రేవరె%శీ%డ్ జి. దినేష్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవులు ఈరోజును ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఏసుక్రీస్తు సాధారణ మనిషిగా భూమి మీదకు వచ్చి మనుషులు పడే కష్టాలన్నీ అనుభవించాడు. గుడ్ ఫ్రైడే అనేది చాలా బాధాకరమైన రోజు కానీ ప్రపంచ మానవాళిని పాపముల నుండి రక్షించడం కోసం యేసు సిలువలో రక్తాన్నిఅర్పించిమరణించారు.మానవులను పాపముల నుండి విముక్తి చేయడం కోసంతానుసంతోషముతో ప్రాణాన్ని త్యాగము చేశారు .కావున ఇది మంచి దినముగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం

### – రాంసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జేగ్గోల్ల సురేష్



**రాయపోల్ మార్చి 29. (ప్రజా జ్యోతి):** రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అని రాంసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జేగోల్ల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మధు బారీ మెజారిటీతో విజయం ఖాయం అని అన్నారు. బీజేపీ పార్టీకి క్యాడర్ లేదని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశల వారీగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని మెదక్ నుండి నీలం మధు అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయం అని ఆయన అన్నారు.

## ఎల్లమ్మ వార్షికోత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట మార్చి29, (ప్రజాజ్యోతి):** గురువారం సిద్దిపేట పట్టణం లోని శ్రీ మహా రేణుక 47వ ఎల్లమ్మ వార్షికోత్సవాల్లో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు